జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

బుధవారం 12-6-2024 పేజీలు : 4





# చక్కబడిందా..?

### నేటి నుంచి ప్రభుత్వ పాఠశాలల పునఃప్రారంభం

కరీంనగర్, జూన్ 11: బడి గంటలు మోగాయి. బుధవారం నుం చి ప్రభుత్వ పాఠశాలు పునఃప్రారం భమవుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొత్తంగా 420 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 20,710 మంది విద్యార్థులు చవువుతున్నారు. మరో 30 పాఠశాలల్లో జీరో ఎన్‌రోల్‌మెంట్ నమోదైంది. 20 నుంచి 30 పాఠశాలల్లో ఒకటి, రెండు తరగతులు ఆంగ్ల మాద్యమం ప్రారంభం కాకపోగా మిగతా అన్ని పాఠశాలల్లో ఒకటి నుంచి పదో తరగతి వరకు పూర్తి స్థాయిలో ఆంగ్ల మాధ్య మ తరగతులను నిర్వహిస్తున్నారు. పలు పాఠశాలల్లో డిజిటల్ తరగతులు కొనసాగనున్నాయి. ఇటీవల ప్రభు త్వం మారిన నేపథ్యంలో పాఠశాలల్లో పనిచేస్తున్న బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ మొదలైంది. దీంతో పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఏర్పడనుంది. మరోవైపు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా. ప్రభుత్వ పాఠశా లల పరిస్థితిలో మార్పులేదు. గత ప్రభుత్వం మన ఊరు- మన బడి పథకం ప్రవేశపెట్టి అభివృద్ధి పనులు చేపట్టింది. కానీ అవి అసంపూర్తిగానే మిగిలిపోయాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు చేయలేదనే వాదనలున్నాయి. దీంతో అదనపు తరగతి గదుల నిర్మాణంతో పాటు మరుగుదొడ్ల నిర్మాణపనులు సైతం పూర్తికాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. ప్రస్తుత ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో అభివృద్ధి పనులు చేపట్టింది. ఈ పనుల్లో చాలా వరకు అంతంత మాత్రంగానే పూర్తయ్యాయి. దీంతో విద్యార్థులకు తిప్పలు తప్పేలా లేవు.ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ విద్య అందిస్తామన్న పాలకుల హామీ నీటిమూటలే అయ్యిందనే అభిప్రాయాలు వ్యక్త మవుతున్నాయి. మన ఊరు - మనబడి పథకం కింద జిల్లాలో మొదటి విడతగా 149 పాఠశాలలను అధికారు లు ఎంపిక చేశారు. 49 పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తయ్యాయి. 90 పాఠశాలల్లో పనులు 50శాతం నుం చి 70శాతం వరకు పూర్తి కాగా మిగిలిన ఎనిమిది పాఠ శాలల్లో పనులు నత్తనడకన సాగుతున్నాయి. టేకుమట్ల మండలకేంద్రంలోని ఎంపీపీఎస్‌లో పనులు ఏమాత్రం ప్రారంభం కాలేదు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి

# హైకోర్టు నోటీసులు

### - కౌశిక్ రెడ్డి పై అనార్హత వేటు కోసం ఈటెల పిటిషన్

### - నెల 20 వ్యక్తిగతంగా ఎమ్మెల్యే హాజరు - పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై సీరియస్ అయినా హైకోర్టు



**జమ్మికుంట, జూన్ 11(ప్రజాజ్యోతి):** హుజురాబాద్ నియోజకవర్గం లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల తేది కి 48 గంటల ముందు కమలాపూర్ మండలంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తనకు ఓటు వేయాలని లేనిచో తన కుటుంబ సభ్యులతో సహా ఆత్మహత్య చేసుకుంటా అనే వ్యాఖ్యలపై హైకోర్టు కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేసింది...ఇదే విషయంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ హైకోర్టులో పాడి కౌశిక్ రెడ్డి పై పిటిషన్ దాఖలు చేశారు.. బ్లాక్ మెయిల్ చేసి గెలిచిన ఎమ్మెల్యే పదవి పై అనార్హత వేటు వేయాలని పిటీషన్ లో వారు కోరారు.. ఈనెల 20న స్వయంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కోర్టులో హాజరై దీనిపై తన వాంగ్మూలం తెలియజేయాలని కోర్టు నోటీసు జారీ చేసింది.. ఎన్నికల సమయంలో పాడి కౌశిక్ రెడ్డి ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు ఓటు వేయనట్లయితే కుటుంబ సభ్యులతో సహా ఆత్మహత్య చేసుకుంటానని గెలిస్తే విజయాత్ర అని ఓడితే శవయాత్ర కు నియోజకవర్గ ప్రజలు రావాలని చేసిన వ్యాఖ్యలపై హైకోర్టు సీరియస్ అయింది..అలాగే ఎన్నికలకు 24గంటల ముందు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తన కూతురు, భార్యతో కలిసి గుండె బరువెక్కిందని విడుదల చేసిన వీడియో కూడా ఓటర్లను బ్లాక్ మెయిల్ చేసినట్టుగానే ఉందని ఈ రెండిటిపై మాజీ మంత్రి ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ గతంలో ఇచ్చిన పిటిషన్ పై విచారణ చేయనున్నారు.. ఇదే విషయమై కౌశిక్ రెడ్డి తో పాటు పోటీ చేసిన 24 మంది హాజరుకావాలని వారికి నోటీసులు జారీ చేశారు.. వారు కూడా హైకోర్టులో హాజరై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిజమా కాదా అనే విషయంపై వాంగ్మూలం ఇవ్వాలని వారికి నోటీసులు జారీ చేశారు.. వీరందరి వాంగ్మూలం తీసుకున్నానంతరం హైకోర్టు ఎలాంటి తీర్పునిస్తుందని వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు..

## బేగంపేటలో బడిబాట



రామగిరి, జూన్ 11 (ప్రజాజ్యోతి) :
బేగంపేట గ్రామ అంగన్ వాడి కేంద్రాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తల్లులకు గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలకు పోషకాహారాంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్ వాడీ టీచర్లు కొండ్ర సుమత, రాచర్ల సరోజ న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన రాపర్తి ప్రసాద్

ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రిగా నియమితులైన నేపథ్యంలో మంగళవారం రోజున బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ ఢిల్లీలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ రాజకీయ ప్రస్థానం బిజెపి కార్యకర్తలకు స్ఫూర్తిదాయకమన్నారు. పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి సామాన్య కార్యకర్త నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ రాణించగలిగారన్నారు .

## కార్మికుల కల నెరవేరి

**రైస్ మిల్లు ఆపరేటర్లకు పెరిగిన వేతనం**



**సుల్తానాబాద్ జూన్ 11 (ప్రజాజ్యోతి)**
సుల్తానాబాద్ రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ కు సిఐటియు కార్మికుల మధ్యన గత రెండు మాసాలుగా,ఫలు దపాలుగా జరిగిన చర్చల మంగళవారం వేతన ఒప్పందం జరిగాయి, ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న వేతనంపై నెలకు 2500 రూపాయలు ప్రతి ఆపరేటర్లకు పెంచాలని, గతంలో ఉన్న బోనస్, పి,ఎఫ్, సర్వీస్ పే, బట్టలు, తదితరములు యధావిధిగా కొనసాగించాలని, ఈ ఒప్పందం తేదీ 17 మే 2024 నుండి 17 మే 16 మే 2026 వరకు రెండు సంవత్సరాలు అమలులో ఉంటుందని ఒప్పందం జరిగాయి ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, తాండ్ర అంజయ్య, నౌండ్ల బ్రహ్మచారి, ఓనర్స్ అసోసియేషన్.జిల్లా అధ్యక్షులు. తిరుపతి రెడ్డి. అసోసి యేషన్ అధ్యక్షులు. ఎర్రవెల్లి పురుషోత్తమరావు. కార్యదర్శి. విజయ్ పాల్ రెడ్డి. కేశవరావు. రమేష్. సత్తయ్య. అర్జున్ రావు. గోపాల్ రావు. శ్రీనివాసరెడ్డి. ప్రసాద్. రైస్ మిల్ ఆపరేటర్స్ పాల్గొన్నారు

# ధరణి సమస్యలకు 10 రోజుల డెడ్ లైన్ విధించిన సీఎం రేవంత్ రెడ్డి

**ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్**

**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో:** ధరణి సమస్యల పరిష్కారానికి 10 రోజుల డెడ్ లైన్ ను సీఎం రేవంత్ రెడ్డి పెట్టిన సమస్యలు పరిష్కారం కాలేదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. కరీంనగర్ ప్రెస్ భవన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ధరణి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు ఆదేశించినప్పటికీ లక్షకు పైగా ఫైల్స్ ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయన్నారు. మార్చి ఒకటి నుంచి 17 వరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం ద్వారా ధరణి సమస్యల అర్జీలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులకు, ముఖ్యంగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ వారు తగు చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన సందర్భంగా స్పెషల్ డ్రైవ్ ఆపి సామాన్య పద్ధతిలోని ఫైల్స్ పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ అవి జరగలేదన్నారు. మే 13 పోలింగ్ తర్వాత రెవిన్యూ మంత్రి శ్రీనివాసరెడ్డి జూన్ 4 లోపు ధరణి సమస్యలన్నీ పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు కాని ఆ విషయం బయటకు రాకుండా రెవెన్యూ అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారని చెప్పారు. ఇవన్నీ సీఎం దృష్టికి వెళ్ల నందున 10 రోజుల్లో ధరణి సమస్యలను పరిష్కరించాలని డెడ్ లైన్ విధించి ఆ లోపు ధరణి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారని అన్నారు. రెవిన్యూ అధికారులు ఇలా ప్రభుత్వ ఆదేశాలను ఎందుకు పాటిస్తాలేరని ధరణి బాధితులు అడుగుతున్నారని తెలిపారు. ధరణి ప్రోగ్రాం ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్ద కుట్రతో ఏర్పాటు చేసింది అన్నారు. దాంతో మన రెవెన్యూ డిపార్ట్మెంట్ పెద్ద అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఉన్నవారు వేల ఎకరాల భూములను గుంజుకునే ప్రయత్నం చేశారని అన్నారు.



టిఆర్ఎస్ ప్రభుత్వం యాక్ట్ 2020 ద్వారా పాత ఆర్ఓఆర్ యాక్ట్ 1971 ని రద్దు చేసిందన్నారు. ధరణి అనే పోర్టల్ పద్ధతి ద్వారా లేనిపోని సమస్యలు సృష్టించి 22 లక్షల ఎకరాల భూములను సమస్య ఆత్మకంగా తయారు చేశారన్నారు. 2023 జూన్ 10 న కరీంనగర్ లో ధరణి ఒక చీడ పీడ అనే సదస్సును ఏర్పాటు చేసి టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రజలకు ఒక పిలుపునివ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత అధికారులు ప్రభుత్వం ని కి సహకరించడం లేదన్నారు. కనుక పెద్ద ఎత్తున ప్రజలు ప్రజాసంఘాలు, రెవెన్యూ అధికారులపై, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ ల పై తిరుగుబాటు చేస్తారని అన్నారు. ఇప్పటి అయిన ధరణి సమస్యలను రెవెన్యూ అధికారులు పరిష్కరించాలని ప్రజామిత్ర డిమాండ్ చేస్తుందన్నారు. రానున్న పరిణామాలకు రెవిన్యూ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ 4 సంవత్సరాల కాలంలో 100 ల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ధరణి సమస్యలకు పరిష్కారం చూపించాలని కొరివి వేణుగోపాల్ కోరారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, బాపు రెడ్డి , రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా శ్రీ మహాశక్తి దేవాలయ

# చతుర్దశ వార్షికోత్సవ మహోత్సవం

- 4ధర్మాలతో పాటు ఐదో ధర్మాన్ని ఆచరించండి.. - ఐదో ధర్మమే సమాజదేవోభవ
- సమాజంలో అనేక సమస్యలున్నాయి..మంచి చేయడమే పుణ్యం
- దేవాలయం అంటే స్ఫూర్తి కేంద్రం భారతీయ సంస్కృతి శ్రేష్టమైంది
- వార్షికోత్సవ వేడుకల్లో భక్తులతో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి



**ప్రజాజ్యోతి కరీంనగర్ బ్యూరో**
కరీంనగర్ పట్టణంలోని చైతన్యపురిలో శక్తివంతమైన ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి, శ్రీ లక్ష్మీగణపతి, శ్రీ అనంత నాగేంద్ర స్వామి దేవత మూర్తులతో కొలువైన దివ్య, మహిమాన్విత క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయ చతుర్దశ (14) వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు మంగళవారం రోజున శ్రీశ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం 4:30 గంటలకు శ్రీ లక్ష్మి గణపతి స్వామి వారికి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు, అనంత నాగేంద్ర స్వామి వారికి జగద్గురువుల కరకములచే పంచామృతాభిషేకం, ఉదయం 8 గంటలకు స్వస్తి పుణ్యా వాచనము, గణపతి పూజ, అఖండ దీపారాధనము, సర్వతోభద్ర మండలం, లక్ష్మి గణపతి హెూమము, రుద్ర సహిత చండీ హెూమం, పూర్ణాహుతి, మంత్రపుష్పం కార్యక్రమాన్ని చేపట్టి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. ఈ సందర్భంగా జగద్గురువు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి అనుగ్రహ భాషణం చేశారు. దేవాలయం అంటేనే స్ఫూర్తి కేంద్రం లాంటివన్నారు. ప్రతి ఒక్కరూ పెద్ద దేవాలయాలనే కాకుండా చిన్నచిన్న దేవాలయాలను కూడా సందర్శించి, ఆ దేవాలయాల అభివృద్ధి కోసం తోచిన సహాయం చేయాలన్నారు. మనం ఆచరించే నాలుగు ధర్మాలతో పాటు ఐదో ధర్మాన్ని కూడా ఆచరించాలని, ఆ ఐదో ధర్మమే సమాజదేవోభవ అని చెప్పారు. సమాజంలో అనేక సమస్యలు ఉన్నాయని, ఆ సమస్యల పరిష్కారం కోసం మన వంతు కృషి చేసి మంచి చేయగలిగితే పుణ్యమవుతుందన్నారు. భారతీయ సంస్కృతి శ్రేష్టమైందని, ఆచారాలు, సాంప్రదాయాలు ఎంతో విశిష్టత కలిగినవన్నారు. అందుకే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచ దేశాలు కూడా ఆచరిస్తున్నాయన్నారు. మన సంస్కృతి ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.



# ఆధారల్లేకుండా నిందలు వేస్తే తోలు తీస్తాం

**- మంత్రి వరకు ఎందుకు సవాల్ నేను స్వీకరిస్తున్న సిద్ధమా**

**- కౌశిక్ రెడ్డి ఐరన్ లెగ్ తో పార్టీల పతనం - కౌశిక్ రెడ్డిని చూసి ఎమ్మెల్యే పదవి సిగ్గుపడుతుంది**

**- మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నా ఎమ్మెల్యే - ఫ్లై యాష్ కి వేబిల్ ఉంటుందా ?**

**- ఎమ్మెల్యే కంటే ఆర్టీవో ఉద్యోగం చెయ్ - స్కామ్ ఎక్కడ జరిగిందో చెప్పాలి ?**

**- బ్లాక్ మెయిల్ స్టార్ గా కౌశిక్ రెడ్డికి నామకరణం - నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**




**జమ్మికుంట, జూన్11 (ప్రజాజ్యోతి):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై, మంత్రులపై ఆధారా లేకుండా నిందలు వేస్తే తోలు తీస్తామని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హెచ్చరించారు. మంగళవారం హుజురాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు....హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరాధార ఆరోపణలు మంత్రి పోన్నం ప్రభాకర్ పై చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఫ్లై యాష్ స్కామ్ గురించి సవాల్ విసిరారని, మంత్రి పొన్నం వరకు అవసరం లేదని తాను సవాల్ ను స్వీకరిస్తున్నానని అన్నారు. చర్చకు ఎక్కడికైనా రెడీ అని అవసరమైతే లారీ అసోసియేషన్ సభ్యులను కూడా చర్చకు ఆహ్వానిస్తామన్నారు. స్కాం ఎక్కడ జరిగిందో చెప్పాలని నిరాధార ఆరోపణలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు...నిజంగా ఫ్లై యాష్ కు సంబంధించిన స్కాం ఉంటే ఆధారాలతో నిరూపించాలని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీగా కౌశిక్ రెడ్డి ఎన్ని అక్రమాలు చేశారో ప్రజలందరికీ తెలుసు అన్నారు. అసలు ఫ్లై యాష్ కి మంత్రికి సంబంధమేముంటుందని ఆయన ప్రశ్నించారు. ఫ్లై యాష్ రాష్ట్రానికి సంబంధం ఉండదని, అది వేస్ట్ మెటీరియల్ గా దానిని బయటకు విక్రయిస్తారని అన్నారు. అసలు ఫ్లై యాష్ ట్రాన్స్పోర్ట్ కు వే బిల్ ఉండదని కనీస జ్ఞానం కూడా ఎమ్మెల్యేకు లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో ఉనికి కోల్పోతున్నాడని భయంతో మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో ఇప్పటికే లారీ అసోసియేషన్ సభ్యులు వీడియో కూడా విడుదల చేశారని, తమని ఎమ్మెల్యే ఇబ్బందులకు గురి చేయద్దు అని ఆ వీడియోలో పేర్కొన్నారు అని అన్నారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆ పదవి కంటే ఎంవీఐ, ఆర్టీఏ అధికారిగా సరిపోతారని రోజు వచ్చి పోయి వాహనాలను తనిఖీ చేసుకుంటూ ఉంటే బాగుంటుందన్నారు. ఒక ట్రాన్స్పోర్ట్ లారీ మెటీరియల్ తో కలిపి కూడా 70 టన్ను ఉండదని ఇంత చిన్న విషయం కూడా తెలియకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే గతంలో కూడా ఎంతోమంది అధికారులను ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు దండుకోవాలని చూస్తున్నారని ఇకపై అతనికి బ్లాక్మెయిల్ స్టార్ గా నామకరణం చేస్తున్నామన్నారు. కౌశిక్ రెడ్డి ఐరన్ లెగ్ గాని వైఎస్ఆర్సిపి లో ఉంటే తెలంగాణలో పార్టీ మనుగడ లేకుండా పోయిందని, కాంగ్రెస్ లో ఉన్నంతకాలం పార్టీ అధికారంలోకి రాలేదని బిఆర్ఎస్ కి చేరగానే బిఆర్ఎస్ అధికారం కోల్పోయిందని ఎద్దేవ చేశారు. కెసిఆర్, కేటీఆర్ కౌశిక్ రెడ్డి లాంటి వ్యక్తులను పక్కకు పెట్టుకుంటే వారి గౌరవం కూడా తగ్గుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరు విజయ్ కుమార్, పొనుగంటి మల్లయ్య, కాజీపేట శ్రీనివాస్, మిడిదొడ్డి శ్రీనివాస్, మిడిదొడ్డి రాజు, అమర్, కొలిపాక శంకర్, సొల్లు బాబు, గోస్కుల రాజ్ కుమార్, పుష్పలత, లంక దాసరి, చందమల్ల బాబు, సమ్మెట సంపత్, మంద బిక్షపతి, లావణ్య, మేకల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి

**జక్కే వీరస్వామిగౌడ్**

**జమ్మికుంట, జూన్11(ప్రజాజ్యోతి):** గత సంవత్సరం నుండి చెట్టు మీదుకెళ్లి పడి గాయాల పాలైన గీతా కార్మికులు చని పోయిన బాధిత కుటుంబాలు ప్రభుత్వ ఎక్స్‌గ్రేషియా అందక ఎదిరి చూస్తున్నారని ప్రభుత్వం వెంటనే విడుదల చేసి ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ(గౌడ సంఘము)రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో చీకట్ల రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీరస్వామిగౌడ్ మాట్లాడుతు గత కేసీఆర్ ప్రభుత్వం గీతా కార్మికులను చిన్న చూపు చూసిందని అందుకే గీతా కార్మికులు గద్దె దింపి ఇంటికి సాగన%శీ%పారని అదే తప్పు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే గీతా కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని ఇప్పటికైనా రాష్ట ప్రభుత్వం గీతా కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేయాలని వీరస్వామిగౌడ్ అన్నారు. గీతా కార్మికుల ప్రమాదాలు అరికట్టడానికి సేఫ్టీ మోకులు అందియ్యటానికి బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ కార్యదర్శి బుర్ర వెంకటేశం గౌడ్ ఐఏఎస్ గారి ఆధ్వర్యంలో పరిశోధనలు చేయించి డెమో రూపొందిం చిట్రాయల్ కూడా చేయటం జరిగిందని త్వరగా నిధులు కేటాయించి రాష్టంలో గీతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించి ప్రమాదాలు జరగకుండా అరికట్టాలని ఈ



విషయంలో బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చొరవ చూపి జాతి బిడ్డల ప్రేమ చూరగొనాలని వీరస్వామిగౌడ్ కోరారు గీతా కార్మికుల పింఛన్ 2 వేల నుండి 4 వేలు చేయాలని గ్రామాల్లో కల్లు మండువల్లో తాటి వనంలో రేకుల షెడ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో రాష్ట ఉపాధ్యక్షులు గండి రంజిత్ కుమార్ గౌడ్ స్థానిక గౌడ సంఘము నాయకులు పచ్చిమట్ల ఎల్లయ్య గౌడ్ హుస్నాబాద్ గీతా కార్మిక సహకార సంఘము డైరెక్టర్ పచ్చిమట్ల రాంబాబు గౌడ్ కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ పచ్చిమట్ల సత్యం గౌడ్ ముంజ నారాయణ గౌడ్ ముంజ రమేష్ గౌడ్ ఆకుల శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపీటీసీ కెక్కెర్ల సంపత్ గౌడ్ కొక్కిస మోగిలి గౌడ్ పుదరి ముత్తయ్య గౌడ్ చీకట్ల సునీల్ కుమార్ గౌడ్ బత్తిని శ్రీకా%శీ%త్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారి పై పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు

**జమ్మికుంట, జూన్11(ప్రజా జ్యోతి):**



జిల్లా పంచాయతీ అధికారి,డివిజనల్ పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారి,పంచాయతీ కార్యదర్శి ల పై పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి ఫిర్యాదు చేసినట్లు యువజన కాంగ్రెస్ నాయకులు టేకుల శ్రావణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుజూరాబాద్ మండల పరిధిలో పలు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని గత 4 నెలల నుండి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని,పలు అక్రమ నిర్మాణాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవడంలో జిల్లా పంచాయతీ అధికారి,మండల పంచాయతీ అధికారులు జాప్యం చేస్తున్నారని అన్నారు. ఈ అక్రమ నిర్మాణాల పై జిల్లా కి సంబంధించిన జిల్లా కలెక్టర్ గారితో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసిన ఫలితం లేదు.అట్టి నిర్మాణాల పై మండల స్థాయి అధికారులు విచారణ జరిపి 4 నెలలు గడిచినా జిల్లా పంచాయతీ అధికారుల దగ్గరి నుండి స్పందన లేకపోవడం తో అక్రమ నిర్మాణాల చేపడుతున్న వారికి అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నందున వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు లో పేర్కొన్నట్లు తెలిపారు...

ఎల్లమ్మ జాతరలో బోనమెత్తిన వొడితల ప్రణవ్

# భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ బోనాలు

## పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు



**జమ్మికుంట, జూన్11(ప్రజాజ్యోతి):** జమ్మికుంట పట్టణంలో మంగళవారం రాత్రి గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై మహిళలతో కలిసి బోనం ఎత్తారు.. గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలకు మహిళలు పెద్ద పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. జమ్మికుంట గాంధీ చౌరస్తా నుండి రంగమ్మపల్లి శివారులోని ఎల్లమ్మ గుడి వద్దకు బోనమెత్తుకొని వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. దారిపొడవునా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో కనువిందు చేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వెలుగొందాలని కోరారు. అనంతరం ఆలయంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక-శివకుమార్ గౌడ్,మున్సిపల్ కౌన్సలర్ శ్రీపతి నరేష్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సంఘ సభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

